---

కృష్ణా... కృష్ణా...

దేవా దీనబాంధవా అసహాయురాలరా కావరా ||2|| దేవా

కాలుని ఐనా కదనములోనా గెలువజాలిన నా పతులూ ||2||

ధర్మ బంధము త్రెంచగలేక మిన్నకుండేరు స్వామి నిన్నే మదిలో నమ్ముకొనేరా

నీవే నాదిక్కు రారా || దేవా ||

మకరిపాలై శరణము వేడిన కరిని కాపాడినావే ||2||

హిరణ్యకశిపు తామసమణచి ప్రహ్లాదు రక్షించినావే...

కుమతులు చేసే ఘోరమునాపి ||2||

కులసతి కాపాడలేవా|| దేవా ||

గోవిందా... గోపీ జనప్రియా... శరణాగత రక్షకా...పాహిమాం పాహి పాహి కృష్ణా....

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy